బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - తిరుపతి : అణగారిన వర్గాల ఆశా జ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఉదయం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి జగ్జీవన్ పార్క్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గారు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 6 ఏప్రిల్ 2024 8పేజీలు

తిరుపతి అసెంబ్లీ సీపీఐ అభ్యర్థిగా పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అసెంబ్లీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అభ్యర్థిగా తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళిని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇండియా కూటమి అభ్యర్థిగా సిపిఎం కాంగ్రెస్ పార్టీల మద్దతుతో మురళి తిరుపతి అసెంబ్లీ నుండి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మురళి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా, ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులుగా పనిచేశారు. తిరుపతిలో ఆటో, హా, బిల్డింగ్, మెడికల్, మున్సిపల్ కార్మికులతో పాటు వీధి విక్రయదారులు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పలు ప్రజా సమస్య లపై పోరాటాలు నిర్వహించారు. జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాకి సిపిఐ నుండి ప్రథమ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. లెనిన్ నగర్, ప్రగతి నగర్, వేదాంతపురం,, బర్డన్ కాలనీ, దేనుడు కాలనీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర వహించి వందలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం ఉద్యమిస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్నారు. ప్రజా ఉద్యమాలలో పలు సార్లు అరెస్టు కాబడి కేసులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో తిరుపతి అసెంబ్లీ నుండి ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. రాష్ట్రానికి అన్యాయం బిజెపి, పార్టీకి కొమ్ము కాస్తున్న వైసిపి టిడిపి జనసేన పార్టీల ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మురళి కోరారు. తనను శాసనసభ్యుడిగా గెలిపిస్తే తిరుపతి సమగ్రాభివృద్ధికి, కార్మిక పేద ప్రజల గొంతుకోగా అసెంబ్లీలో వినిపిస్తానని పోరాడుతానని తెలియజేశారు.

ఇస్రో మరో కొత్త తరహా

ప్రయోగానికి సిద్ధం

తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి శనివారం ఉదయం 6 గంటలకు తొలి ప్రైవేట్ రాకెట్ లాంచ్ ప్యాడ్ ద్వారా ప్రైవేట్ రాకెట్ ప్రయోగం.అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ స్టార్టప్ వారి అగ్నిభాణ్ రాకెట్ను ప్రయోగించనున్నారు.

వివరాలు మెయిన్‌లో

యువ ఓటర్ల చైతన్యం కోసం షార్ట్ ఫిలిం పోటీలు

- కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో యువ ఓటర్లను చైతన్యం చేసేందుకు స్వీప్ కార్యక్రమాలలో భాగంగా షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.వీడియో నిడివి గరిష్టంగా 100 సెకండ్లు మించరాదని, ఓటు విలువ తెలియచేసేలా, నిజాయితీగా ఓటువేయడంపై మరియు జిల్లాలో ఓటు టర్న్ ఔట్ శాతం పెరిగేందుకు సూచనలతో వీడియోను రూపొందించాలని తెలియ జేసా రు. ఈ పోటీలో పాల్గొనే వారు తిరుపతి జిల్లా వాస్తవ్యులుగా ఉండాలని , వీడియోలు ఎన్నికల నియమావళి , కాపీ రైట్స్ యాక్ట్

2లో

టీటీడీ ఆధ్వర్యంలో

మొట్టమొదటిసారిగా తెలుగు క్యాలెండర్

శ్రీవారి భక్తులందరికీ క్రోధినామ ఉగాది శుభాకాంక్షలు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

వివరాలు 2లో

తిరుపతి జిల్లా కలెక్టర్‌గా

ప్రవీణ్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రవీణ్ కుమార్ గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా నూతన కలెక్టర్‌కి డిఆర్‌ఓ పెంచల కిషోర్, ఇతర అధికారులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

జగ్జీవన్ రాంకు ఘనంగా నివాళులర్పించిన సిపిఐ,అనుబంధ ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - తిరుపతి : బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళీ మాట్లాడుతూ, (ఏప్రిల్ 5, 1908 - జులై 6, 1986) వరకు పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడుగా ,సంఘ సంస్కర్తగా , రాజకీయవేత్తగా బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచిన. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. అని ఆయన సేవలను కొనియాడారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక మంత్రిగా కాకుండా ఉప ప్రధానిగా అతని సేవలను కొనియాడారు, ఆ తరువాత అఖిల భారత అభ్యు దయ సంఘం జిల్లా కన్వీనర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ జి.గురవయ్య , దళిత హక్కుల పోరాట

2లో

ప్రశాంత వాతావరణంలో

ఎన్నికలు నిర్వహిస్తాం

- జిల్లా నూతన ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే తన ప్రధాన లక్ష్మయ్య చిత్తూరు జిల్లా నూతన ఎస్పి మణికంత చందోల్ తెలిపారు.

జగ్జీవన్ రాంకు ఘనంగా నివాళులర్పించిన సిపిఐ

(మొదటి పేజీ తరువాయి) సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్యగార్లు, మాట్లాడుతూ దేశంలో జగజ్జీవన్ రామ్ హయాంలో అనేక మైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగజ్జీవన్ రామకే దక్కిందని వాళ్లు అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చనిపోయిన తర్వాత మొట్టమొదట దళిత సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాహిత్యాన్ని మొత్తాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన ఘనత కూడా బాబు జగ్జీవన్ రావు దానిని వాళ్ళు అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, ఏఐయు టు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ. చేతివృత్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి రామచంద్రయ్య. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగభూషణం, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జింక నాగరాజు, శ్రీను, ప్రమీల అల్లా బక్షి, గోవిందస్వామి, కే.వై.రాజా, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి) శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీగా చిత్తూరులోని జిల్లా పోలీస్ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల్లో వృత్తి నైపుణ్యత ను పెంచుతానని కమ్యూనిటిపోలీసింగ్ విధానాన్ని బలపరుస్తామన్నారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరిపించేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకునేల ప్రణాళికలు సిద్ధం చేస్తాం అని తెలియజేసారు. జిల్లా పోలీసుల యందు వృత్తి నైపుణ్యత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రజల పట్ల పోలీసులపై నమ్మకాన్ని పెంచుతూ ప్రజలకు దగ్గర అయ్యేలా చేస్తామని , జిల్లాలో శాంతిభద్రత ల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యువ ఓటర్ల చైతన్యం కోసం షార్ట్ ఫిలిం పోటీలు

(మొదటి పేజీ తరువాయి) అనుగుణంగా రూపొందించాలని తెలియజేసారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 20/4/2024 ఆఖరి తేదీ అని, మరిన్ని వివరాలకు 944003204 మరియు 9440573537 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్వో పెంచల కిషోర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మురళీకృష్ణ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొట్టమొదటిసారిగా తెలుగు క్యాలెండర్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు భక్తులందరికీ శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలియజేశారు. మొట్టమొదటిసారిగా ఉగాది తెలుగు క్యాలెండర్‌ను టీటీడీ ప్రచురించిందని, వచ్చే వారం నుంచి భక్తులకు అందుబాటులోకి రానున్నాయని ఈవో తెలిపారు.తిరుపతి టిటిడి పరిపా లనా భవనంలోని మీటింగ్ హాల్‌లో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి శ్రీవారి భక్తులకు, దాతలకు, అర్చకులకు, టిటిడి సిబ్బందికి, శ్రీవారి సేవకులకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఏప్రిల్ 9వ తేదీన తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తాం. ఈ సందర్భంగా టిటిడి ఆస్థాన పండితులు ఆస్థానం, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఇందులో దేశకాల, ఋతు పరిస్థితులను, నక్షత్ర, రాశి, వారఫలాలను పండితులు తెలియజేస్తారు.శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని భక్తులందరూ కొనుగోలు చేసేందుకు వీలుగా ఇప్పటికే తిరుమల, తిరుపతిలోని టిటిడి బుక్‌స్టాళ్లలో అందుబాటులో ఉంచాం. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై, బెంగళూరు లలో అందుబాటులో ఉంటాయన్నారు.శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి మహోత్సవం ఏప్రిల్ 5న సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనం లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 21 నుండి 23వ తేది వరకు తిరుమలలోని వసంత మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము. ఇందులో భాగంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 8 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్లు స్వర్ణరథంపై ఊరేగి భక్తులకు దర్శనం ఇస్తారు. టిటిడికి అనుబంధంగా ఉన్న పురాతనమైన ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఈ నెల 17 నుంచి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 22వ తేదీన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు జరుగుతుంది. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులు విచ్చేసి బ్రహ్మోత్సవాల వైభవాన్ని తిలకించాలని కోరుతున్నాం. టిటిడి స్థానిక ఆలయాలలో బ్రహ్మోత్సవాలు : ఏప్రిల్ 5 నుండి నుండి 13వ తేదీ వరకు తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, ఏప్రిల్ 12 నుండి 20వ తేదీ వరకు వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు,ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు చంద్రగిరిలోని శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ గారు మార్చి 27వ తేదీన ఎస్వీ వేద విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అత్యంత పురాతనమైన తాళపత్ర గ్రంథాలను ఇక్కడ డిజిటలైజ్ చేసి భద్ర పరుస్తున్న విధానాన్ని ఆయన అభినందించారు. భావితరాలకు సనాతన భారతీయ విజ్ఞానాన్ని అందించేందుకు తాళపత్రాలలోని విజ్ఞానాన్ని ప్రచురించడానికి టిటిడి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీబిసి కార్యక్రమాలు భేష్

- డయల్ యువర్ ఈవోలో భక్తుల ప్రశంసలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :తిరుమల నాదనీరా జనం వేదికపై టీటీడీ చేపట్టిన సుందరాకాండ, అయో ధ్యకాండ, భగవద్గీత, గరుడ పురాణం పారాయణం వంటి ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్‌పై దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ప్రశంసల జల్లు కురిపించారు.తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్‌లో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు. విశాఖపట్నం కు చెందిన అన్నపూర్ణ మాట్లాడు తూ, టీటీడీ భక్తులకు అందిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు చాలా బాగున్నాయన్నారు. అందుకు ఈవో సమా దానం ఇస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి ప్రశంసలు మాకు, మా ఉద్యోగులందరికీ స్ఫూర్తిని కలిగిస్తాయని, మరింత ఉత్సాహంతో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అనేక దశాబ్దాలుగా ఛైర్మన్లు, ఈవోలు, జేఈవోలు, అధికారులు, ఉద్యోగులు యాత్రికులకు మెరుగైన సేవలను అందించడానికి చాలా కృషి చేశారన్నారు. హైదరాబాద్‌కు చెందిన పవన్ కుమార్ మాట్లాడుతూ, తిరుమల నుండి తిరుపతికి వెళ్లే చివరి బస్సు సర్వీసును మరో గంట పాటు పొడిగించాలని కోరారు. ఆలస్యం కారణంగా చాలా మంది యాత్రికులు తిరుమలలోనే ఉంటున్నా న్నారు. దీనిపై ఈవో మాట్లాడుతూ, తిరుమల ఘాట్ రోడ్లు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయన్నారు. కావున అటవీ నిబంధనల ప్రకారం అర్ధరాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామున 3 గంటల వరకు ఆంక్షలు పాటిం చాలని, ఆ సమయంలో అనేక వన్యప్రాణులు దారులు దాటుతాయని చెప్పారు. అయితే రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో, ప్రత్యేక రోజులలో తిరుమలలో భక్తుల రద్దీని నివారించేందుకు 24 గంటలూ డౌన్‌ఘాట్ రోడ్డును తెరిచి ఉంచుతామని తెలిపారు. జగిత్యాలకు చెందిన రమేష్, తిరుపతికి చెందిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఆఫ్ లైన్ లక్కీ డిప్ మెసేజ్‌లు రావడంలేదు, మెసేజ్‌లు వచ్చేలా చర్యలు తీసుకోండి అని కోరారు. అందుకు ఈవో సమాధానం ఇస్తూ, ఆఫ్ లైన్ లక్కీ డిప్ యాప్ సరిగ్గా పనిచేస్తోందని, అయితే మొబైల్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం వల్ల కొంతమంది భక్తులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు సిగ్నల్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అన్ని మొబైల్ కంపెనీలతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన దినేష్ మాట్లాడుతూ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో కోవిడ్‌కు ముందు ఉన్నట్లు అన్నప్రసాదం, తాగునీరు పంపిణీని పునఃప్రారంభించాలని కోరారు. దీనిపై ఈవో మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత టీటీడీ అన్నిసేవలను తిరిగి ప్రారంభించిం దన్నారు. దాతల సహకారంతో తిరుమలలో 120 ఆర్‌ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని చోట్ల భక్తులకు తాగునీటి సౌకర్యం అద్భుతంగా ఉన్నదన్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో అన్నప్రసాదం, తాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు.గుజరాత్ రాష్ట్రానికి చెందిన వెంకటేష్ మాట్లాడుతూ, గుజరాత్ రాష్ట్రంలో 120 ఏళ్ల పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఉందని, దానిని పునరుద్ధరిం చడానికి ఈవో సలహా కోరారు. అందుకు ఈవో సమాధానం ఇస్తూ, సాధారణంగా భక్తుల కోరిక మేరకు నూతన ఆలయాలు నిర్మించాలన్నా, పురాతన ఆలయాలు పునరుద్ధరించాలన్నా టీటీడీ అధికారుల బృందం ఆలయాన్ని సందర్శించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి శ్రీవాణి నిధులతో ఆలయాన్ని పునఃనిర్మిస్తుందన్నారు. మంచిర్యాలకు చెందిన శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో తన విజ్ఞప్తికి స్పందించి గత ఏడాది డిసెంబరు నెలలో టీటీడీ అధికారుల బృందం శ్రీవారి ఆలయ నిర్మాణానికి తమ ప్రాంతాన్ని సందర్శించిందన్నారు. అయితే ఇప్పటి వరకు తనకు ఆలయ నిర్మాణ పురోగతిపై ఎలాంటి సమాచారం అందలేదన్నారు. అందుకు ఈవో స్పందిస్తూ, శ్రీవాణి ట్రస్టు ద్వారా గత మూడేళ్లలో 3600 ఆలయాలు నిర్మించామని, అందులో 1700 ఆలయాలు పూర్తయ్యా యని, మరికొన్ని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. టీటీడీకి ప్రతిరోజూ ఆలయాల నిర్మాణాలకు సంబంధించి వేలాది అభ్యర్థనలు వస్తున్నాయని, వాటిని పరిశీలించి నిర్మాణ ప్రక్రియ చేపడతామన్నారు. ఈ క్రమంలో కొంత సమయం పడుతుందన్నారు. త్వరలో తమ అధికారులు ఆలయ పురోగతిపై సమాచారం అందిస్తార న్నారు.హైదరాబాద్‌కు చెందిన నాగరాజు మాట్లాడుతూ, శ్రీవారి దర్శనం త్వరగా పూర్తవుతోందని, కానీ లడ్డూ ప్రసాదం కాంప్లెక్స్‌లో షిఫ్టుల మార్పు కారణంగా లడ్డూల జారీలో చాలా ఆలస్యమవుతున్నదని, త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలసిందిగా కోరారు. దీనిపై ఈవో మాట్లాడుతూ, ప్రస్తుతం 60 కౌంటర్లు పనిచేస్తున్నాయని, వేసవి సెలవుల్లో అదనంగా మరో 15 కౌంటర్లు ఏర్పాటు చేసి, లడ్డూ కాంప్లెక్స్‌లోని క్యూ లైన్లలో భక్తులు వేచి ఉండే సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు.తిరుపతికి చెందిన వేంకటేశ్వర్లు మాట్లాడుతూ, టీటీడీ సామాన్య భక్తుల కొరకు దర్శన, వసతి విధానాలలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చినందుకు ఈవో మరియు ఇతర అధికారులు బృందానికి అభినందనలు తెలిపారు. ఆఫ్ లైన్ లక్కీ డిప్ ద్వారా విఐపి బ్రేక్ దర్శనాన్ని కూడా ప్రవేశపెట్టండి. అందుకు ఈవో స్పందిస్తూ, “వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. తిరుపతిలో ఎస్ఎస్‌డి (ఉచిత దర్శనం) టోకెన్లను 30 వేలకు పెంచాము. వేసవి సెలవుల్లో సాధారణ భక్తులకు ఎక్కువ సమయం కేటాయించడమే మా ప్రాధాన్యత” అని ఆయన చెప్పారు. ఆఫ్‌లైన్ లక్కీ డిప్ ద్వారా విఐపి బ్రేక్ దర్శనాన్ని ప్రవేశ పెట్టే సూచనపై సాధ్యా సాధ్యాలను అధికారులతో చర్చిస్తామన్నారు. మరికొ ందరు భక్తులు శ్రీవారి సేవ, దాతలు, దివ్యాంగులు, వయో వృద్ధులు, సంవత్సరంలోపు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వసతి, దర్శనాలు, కాషన్ డిపాజిట్ రీఫండ్ తదితర అంశాలకు సంబంధించి తమ తమ సూచనలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతే తెలుగుదేశం లక్ష్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ముస్లింల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకుని రేణిగుంట పట్టణ శివారులోని వై కన్వెన్షన్ హాలులో శు క్రవారం రాత్రి ముస్లింలకు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలసి భోంచేశారు. ఇఫ్తార్ విందు సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లా డుతూ... తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ సంక్షేమ పథకాలకు చరమగీతం పాడారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే పూర్వపు సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక శ్రీకాళహస్తి నియోజ కవర్గంలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేశారన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో రెండు షాదీమ హాళ్ళు, రెండు ఈద్గాలకు స్థలం కేటాయించడంతో పాటు వాటిని నిర్మించి ఇచ్చారన్నారు. మసీదుల అభివృద్ధికి కూడా ఆయన సహకరించారన్నారు. ముస్లింల స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించిన ఘనత కూడా తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిదే అన్నారు. శ్రీకాళహస్తిలోనే ముస్లింల కోసం సుమారు రూ.150కోట్లు ఆస్తులు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కేటాయించారన్నారు. ఇక రేణిగుంట మండలంలో కూడా ముస్లిం మైనార్టీల కోసం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశారని ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గుర్తు చేశారు. తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే తన తండ్రిలా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పిస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ముస్లింలు ప్రతి ఒక్కరూ ఎన్డీఏ కూటమికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంలు పరిశీలన

విశాలాంధ్ర - తిరుపతి : సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పోలింగ్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు తిరుపతి జిల్లా కేంద్రంలో ఈవిఎం స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల సన్నద్ధతపై ఎస్వీ జూనియర్ కాలేజి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ భవనాలలో ఏర్పాట్లను డిఆర్ఓ పెంచల కిషోర్ తో కలిసి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఎస్వీ జూనియర్ కాలేజి నందు సూళ్లూరు పేట, గూడూరు, వెంకటగిరి అసెంబ్లీ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గాల పోలింగ్ అయిన ఈవిఎం ల స్ట్రాంగ్ రూం మరియు కౌంటింగ్ కేంద్రంగా, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కాలేజి నందు తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గాల పోలింగ్ అయిన ఈవిఎం ల స్ట్రాంగ్ రూం మరియు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, భద్రత పకడ్బం దీగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వీరి వెంట తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు ఉన్నారు.

డా.బాబు జగజ్జీవన్‌రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర - తిరుపతి : సమసమాజ స్థాపన కోసం పాటు పడిన డాఎం బాబు జగజ్జీవన్ రామ్ జీవితాన్ని ప్రతి ఒకరు ఆదర్శంగా తీసుకుని, వారి ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని జేఈవో శ్రీ వీరబ్రహ్మం కోరారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను తిరుపతి మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ నిమ్నకులంలో జన్మించిన బాబు జగజ్జీవన్‌రామ్ డబ్బు లేకపోయినా, కులవివక్ష ఎదురైనా వాటిని అధిగమించారని, కష్టపడి చదువుకుని సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా ఎదిగి భారత ఉప ప్రధాని పదవిని అలంకరించారని తెలియజేశారు. భారత రాజకీయాలలో క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో వివిధ మంత్రి పదవులకు వన్నెతెచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అటుతరువాత సమాజంలో సమస్యలను అధ్యయనంచేసి, వాటి పరిష్కారానికి తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్యానంతరం మొదటి కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల అభ్యున్నతి కోసం పలు చట్టాలు తీసుకువచ్చారన్నారు. తరువాత పలువురు టీటీడీ ఉద్యోగులు ప్రసంగించారు. అంతకుముందు జేఈవో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి డెప్యూటీ ఈవోలు స్నేహలత, దేవేంద్రబాబు, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో టీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

భక్తులకు శరణాగతి నేర్పిన అన్నమయ్య : డాక్టర్ రవి కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శుక్రవారం సాహితీ సదస్సులు ప్రారంభమయ్యాయి. సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ రవి కుమార్ "అన్నమయ్య - యోగ సంకీర్తనలు" అనే అంశంపై ఉపన్యసిస్తూ, ప్రసిద్ధ శ్రీవైష్ణవాచార్యులు భగవద్ రామానుజులు తెలియజేసిన అష్టాక్షరి మంత్రాన్ని అన్నమయ్య తన సంకీర్తనల ద్వారా శ్రీ వైష్ణవ ధర్మాన్ని, భక్తి తత్వాన్ని ప్రచారం చేసినట్టు తెలిపారు. అన్నమయ్య యోగ సంకీర్తనల ద్వారా ధర్మ, భక్తి, శరణాగతి, అహింస ప్రధానంగా ఉన్నాయన్నారు. హింసకు దూరంగా ఉండి భగవంతునిపై పూర్తి విశ్వాసంతో నామసంకీర్తనం చేస్తే ముక్తి కలుగుతుందని అన్నమయ్య కీర్తనల ద్వారా అవగతమవుతుందని వివరించారు. నరసాపురంకు చెందిన ప్రముఖ సాహితీవేత్త డా.రామారావు 'అన్నమయ్య - భావుకత' అనే అంశంపై ఉపన్యసిస్తూ, సామాన్య ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అన్నమయ్య కీర్తనలను రచించినట్టు తెలిపారు. వాడుక భాషలోని సామెతలు, పలుకుబడులను ఉపయోగించి పామరులకు సైతం అర్థమయ్యేలా రచనలు చేశారని కొనియాడారు. హరిభక్తి, సద్భావన, సామాజిక సంఘ సంస్కర్తగా అన్నమయ్య నిలిచారని వివరించారు. అనంతరం తిరుపతికి చెందిన తెలుగు అధ్యాపకులు శ్రీ రాములు 'వాగ్గేయకారులు - అన్నమయ్య ప్రత్యేకత' అనే అంశంపై ఉపన్యసిస్తూ, శరణాగతి, లోకనీతి, వేదాల్లోని సారాన్ని కలిపి అన్నమయ్య తన సాహిత్యాన్ని సృష్టించారని పేర్కొన్నారు. యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. అన్ని మంత్రాల సారం శ్రీ వేంకటేశ్వర మంత్రంలో ఉందంటూ స్వామివారిపై ఎనలేని భక్తిని చాటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టుసంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, పుర ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన సుమారు 40 టీడీపీ కుటుంబాలు శుక్రవారం వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు కండువా కప్పి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో ఆది, ప్రభాకర్ రెడ్డి, సాయి, దుర్గాప్రసాద్, మోహన్, మునిరెడ్డి, రఘు, భాస్కర్, చెంచు రెడ్డి, సోము, సహదేవరెడ్డి, నరేంద్ర, వెంకటేష్, గణేష్, దన, ధర్మారెడ్డి, మునిరెడ్డి, చెంచుముని, శేఖర్, రాంబాబు, శేఖర్, నాగరాజు ,మునిశేఖర్, యుగంధర్, శివారెడ్డి, చెంచుముని రెడ్డి ,నాగిరెడ్డి,రామిరెడ్డి, రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, సీతారాం రెడ్డి, బికి రెడ్డి, కుమార్ రెడ్డి, రాజా, బాలాజీ, మునికృష్ణ, వెంకటరెడ్డి, గురవారెడ్డి, కృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, పాపమ్మ, శాంతమ్మ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు తెలుగుదేశం ప్రభుత్వం

రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉంది : జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్

విశాలాంధ్ర - చిత్తూరు: సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు తెలుగుదేశం ప్రభుత్వం అని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూర్ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టిడిపి బిజెపి జనసేన పార్టీ ఇన్చార్జిలతో ఆయన సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో సిఆర్ రాజన్ మాట్లాడుతూ నేను రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వ నాశనం అయ్యా అన్నారు . బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. నేడు గాడితప్పిన రాష్ట్రా న్ని సక్రమమైన మార్గంలో నలపాలంటే రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఖజానా ఖాళీ అయిన రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు .ఎన్నికల సందర్భంగా టిడిపి పార్టీ చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామ న్నారు. నేడు పెన్షన్లు కూడా సక్రమంగా పంపిణీ చేసిన స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. చిత్తూరు పార్లమెంట్ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ద్దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు కారణంగా అధికార పార్టీ పెన్షన్ ఇవ్వడం లోనూ కాలయాపన చేసిందని దీన్ని కప్పిపుచ్చుకోవడానికి తెలుగుదే శం పార్టీపై నిందలు వేస్తున్నట్లు చెప్పారు. గతంలో సినిమా టికెట్లు మద్యం షాపులను మధ్యాన్ని విక్రయించడానికి అధికార యంత్రాం గాన్ని వినియోగించిన వైసిపి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీలో అధికార యంత్రాంగాన్ని ఎందుకు వినియోగించుకోలేదని ప్రశ్నించారు. కేవలం టిడిపిపై నిందలు వేయడానికే పెన్షన్ ఎపిసోడ్ ను వైసిపి నడిపిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 72 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగా ఈ ఐదు సంవత్సరాల్లో 28 శాతం పనులను ఈ ప్రభుత్వం చేయలేకపోయిందని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయింటే రాయలసీమ కు తాగునీరు సాగునీరు సమస్యలు తీరేదన్నారు . ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో అర్ధాంతంగా టెండర్లను మార్చారని దీనివల్ల పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి అభ్యర్థులు దొరక్క ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చారని ఆరోపించడంలో అర్థం లేదన్నారు. ఈ విషయంలో వైసిపి పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం ఉండాలని అందుకే బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చింద న్నారు. రాష్ట్ర అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున ప్రజలు వాస్తవాల ను గుర్తించి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లను సక్రంగా అందించలేని కారణంగా సుమా రు 32 మంది వృద్ధులు మరణించారని ఈ మరణాలు ప్రభుత్వ హత్యలేనన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని దీనికి స్వస్తి చెప్పాలంటే టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నేతలు మనోహర్ ,తులసి ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ జనసేన పార్టీ బిజెపి టిడిపి లతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మిత్ర పక్షాల ప్రభుత్వం ఏర్పాటుకు అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సురేంద్ర కుమార్ మోహన్ రాజ్, జనసేన నేతలు కవిత, మురళి రెడ్డి, బిజెపి నేతలు మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వి.వి.ఆర్

విశాలాంధ్ర - తిరుపతి : ఉపాధ్యాయ ఉద్యమ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయ వాణి పత్రిక స్థాపకులు స్వర్గీయ వీణ విజయరామరాజు (వి. వి.ఆర్.) 24వ వర్ధంతి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ న 116వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక బైరాగపట్టడిలోని ఎస్టియు భవన్లో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు ,జగన్నాథంల ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, ధనంజయ నాయుడు లు మాట్లాడుతూ లిఉపాధ్యా య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వివిఆర్ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘ ఏర్పాటులో ఆనాటి ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని, తన విద్యార్హత సర్టిఫికెట్లను రద్దుచేసి ఉద్యోగం నుండి తొలగించినా ఎదుఠెడ్డి ఉపాధ్యాయసంఘం ఏర్పాటు చేసిన ధీశాలి వి.వి.ఆర్ అన్నారు. ఉపాధ్యా య , విద్యా రంగసంక్షేమానికి కృషిచేసిన వ్యక్తి,త్యాగశీలి వివిఆర్ అని వివరించారు. అదేవిధంగా భారతదేశం మొదటి ఉప ప్రధానిగా, సామాజిక సేవకుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘసంస్కర్తగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి అభ్యున్నతికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, జగన్నాథం లు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వివిఆర్ శాసనమండలిలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న పోరాట యోధుడు అని తెలిపారు. బాబు జగజీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. స్థానిక జగజీవన్ రామ్ పార్క్ వద్ద, పదవ తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. పదో తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయ వాణి పత్రికలను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ద్వారా విడుదల చేసి విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ,జిల్లా నాయకులు వాసు, మిఠాయి వేణుగోపాల్, రామాంజనేయులు, దేవేంద్ర పెరిమిడి, హరిబాబు, మురళి, రమేష్ నాయక్, మధుసూదన్ రాజు ,రమణారెడ్డి,అన్నమయ్య జిల్లా నాయకులు గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పండుగ సందర్భంగా

స్విమ్స్ ఓ.పి మరియు ఓ.టి. లకు సెలవు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కు ఉగాది పండుగ సందర్భంగా 09.04.2024 వ తేది (మంగళవారం) రోజున ఓ.పి. మరియు ఓ.టి.లకు సెలవు దినంగా ప్రకటించినారు. స్విమ్స్ అత్యవసర సేవలు యదాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ డైరెక్టర్, వైస్‌ఛాన్సిలర్ డా.ఆర్.వి.కుమార్‌ఒక ప్రకటనలో తెలియచేశారు.

వృద్ధాప్య పెన్షన్ కోసం వెళ్లి మరణించిన

మురుగేశ్ గౌడ్ ఇంట నివాళులు అర్పించిన గురజాల

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం రామభద్రాపురం గ్రామపంచాయతీ చుక్కావారిపల్లి గ్రామానికి చెందిన వయోవృద్ధుడు మురుగేష్ గౌడ్ నిన్నటి రోజున వృద్ధాప్య పెన్షన్ కోసం చుక్కావారి పల్లి నుండి రామభద్రాపురం సచివాలయంకు కాళి నడకన వెళ్లే సందర్భంగా వేసవి తాపానికి తట్టుకోలేక అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న చిత్తూరు నియోజకవర్గం టిడిపి జనసేన మరియు బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీ గురుజాల జగన్ మోహన్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతి సచివాలయం పరిధిలో సుమారు 300 మంది పెన్షర్లు ఉంటారని పంచాయతి సచివాలయం సిబ్బంది 10-12 మంది ఉద్యోగులు ఉంటారని, ప్రతి ఒక్క ఉద్యోగి 10 మందికి ఇచ్చినా ఇలాంటి దుష్పరిణామాలు జరిగొండేవి కావని, ఇది ముమ్మాటికి జగన్మోహన్ రెడ్డి హత్య అని, శేవ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి కొత్త ఏమి కాదని, ఇక నయినా మేల్కొండి అవ్వా తాతలు అని తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. రాబోయేది బాబు ప్రభుత్వం లో ఇంటి వద్దే 4000 పెన్షన్ అందిస్తుందని తెలియజేసారు, ఈ శోక సంతసములో పాల్గొన్న హేమాద్రి నాయుడు, మాజీ సర్పంచ్ పయణి, మాజీ ఎంపీటీసీ సభ్యులు షణ్ముఖం, నాయకులు వరదరాజుల నాయుడు, గణపతి గౌడ్ గోవింద నాయుడు మరియు గ్రామస్తులు పాల్గొని వారి కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలిపారు.

ఇండియా కూటమిని గెలిపించుకుందాం

-డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మే నెల 13వ తేదీన జరగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించుకుందామని శ్రీకాళహస్తి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ... ఇండియా కూటమి లో ఉన్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీల నేతలను కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపరిచాలని కోరుతున్నాన న్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని వారికి విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో మతతత్వ పార్టీ అయిన బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశ సార్వభౌమాధికారం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమని, వైసీపీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సందర్భంలో ఇండియా కూటమి అభ్యర్థిని బలపరిచి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి, పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, మండల కార్యదర్శులు మోహన్ రెడ్డి ,మించల శివకుమార్, శ్రీనివాసులు, ఏఐటీయూసీ నియోజ కవర్గ అధ్యక్షులు మురళి, సీపీఐ పట్టణ నాయకులు ధనంజయలు, నవీన్, రజాక్, ఏఐవైఎఫ్ నాయకులు భాను,ఎస్ కే ఆశిక్, ముని, మహిళా సంఘం నాయకులు చారుశీల తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడు పేట: స్వాతంత్ర సమరయోధుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం పాలెపు నాగర్జున ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం పక్కన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య బాబుజగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి సంజీవయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగజీవన్ రామ్ అని అన్నారు. అంటరానితనం ప్రబలంగా ఉన్న రోజుల్లో, వారి సమానత్వం కోసం చైతన్యం తీసుకువచ్చిన నేతగా అందరి హృదయాల్లో ఉన్నారన్నారు. 1937 లోనే శాసనసభ్యుడిగా ఎన్నికై 40 సంవత్సరాలు వివిధ మంత్రి పదవులను అలంకరించి శాసనసభ ఉపసభ్యునిగా వ్యవహరిం చారన్నారు. 1946లో జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో చాలా చిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చారన్నారు. ఇండోనేషియా పాకిస్తాన్ యుద్ధం జరిగినప్పుడు భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి తమ నైపుణ్యంతో చాకచక్యంగా వ్యవహరించి పేరు ప్రఖ్యాతలు ఘటించారన్నారు.భారతదేశానికి ఉపప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. అంతటి మహాభావుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సంజీవయ్య తెలిపారు.బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఆయన చిత్రపటం వద్ద నిర్వహించుకోవడం తనకు ఒకింత బాధగా ఉందని తెలిపారు.వచ్చే సంవత్సరం నిర్వహించే జయంతి వేడుకలు ఆయన విగ్రహం వద్ద నిర్వహించేలా, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చదలవాడ కుమార్,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,కౌన్సిలర్లు పాపిరెడ్డి చంద్ర రెడ్డి,ధారా రవి,వైకాపా యువ నేతలు కాలగంద సునీల్, ఎస్ జె రాజేష్,సాధు మోహన్ తదితరులు హాజరైనారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ 117వ జయంతి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో బాబు జగ్జీవన్ 117వ జయంతి సోమల బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో బెస్ట్ పార్లమెంటరీన్‌గా ఉప ప్రధానమంత్రిగా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తిగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన ఏకైక వ్యక్తిగా అణగారిన వర్గాల కోసం ఎన్నో విధాలుగా హరిత విప్లవానికి వన్నెతెచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముగిలేశ్వర మండల అధ్యక్షులు పి ప్రకాష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రభుకుమార్ టి.లక్ష్మీపతి రమణ శ్రీరాములు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ

- భారీఎత్తున తెలుగు దేశం పార్టీలో ప్రముఖ ద్వితీయ శ్రేణి నాయకులు చేరికలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. వెస్ట్ గోదావరి జిల్లా , గోపాలపురం నియోజకవర్గం లో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో భారీ ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ప్రముఖ ద్వితీయశ్రేణి నాయకులు చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పాకాల మండల జడ్పిటిసి నంగా పద్మజ, భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంగా బాబు, చంద్రగిరి మండలం ఐయితేపల్లికి చెందిన సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త రమణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముడిపల్లి సురేష్ రెడ్డి, నంగా నితిన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, విక్కీ ప్రసన్న లు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. వెస్ట్ గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారమే వైకాపా పార్టీకి రాజీనామా చేసిన పాకాల జెడ్పీటీసీ నంగా పద్మజ, నంగా బాబు రెడ్డి దంపతులు మాట్లాడుతూ కష్టపడిన వారికి వైసీపీలో తగిన గుర్తింపు లేదని, ఎమ్మెల్యే పిఏలు, పిఆర్ఓల పెత్తనం ఎక్కువైందని విమర్శించారు. కనీసం ప్రోటోకాల్ కూడా పాటించకుండా అవమానిస్తున్నారని ఆవేదన చెందారు. 5 ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేక పోయామని పార్టీలో ఉత్సవ విగ్రహాల్లా ఉండలేకే వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నా మన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన పది సంవత్సరాల పదవీకాలంలో నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోక గంజాయి హబ్ గా మార్చారని దోపిడీలు దౌర్జన్యాలు భూ కబ్జాలు తప్ప ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడం శోచనీయమన్నారు. అందుకే తాము ఆ పార్టీ వీడి గత ఎన్నికల్లో ఓటమి చవిచూసినప్పటికీ నిరంతరం ప్రజల తో మమేకమై వారి సమస్యల కోసం పోరాడుతున్న పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమైన ప్రముఖ ద్వితీయ శ్రేణి నాయకుల రాకతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకున్నట్లయింది. సాధారణ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్ది తెలుగుదేశం పార్టీ లోకి ఇంకా వలసల పరంపర కొనసాగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. పాలనా దక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి, అలాగే చంద్రగిరి కోటపై తెలుగు దేశం పార్టీ జెండాను ఎగరవేసి పులివర్తి నానిని శాసనసభ్యులుగా గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను కలిసిన వారిలో టీడీపీ సీనియర్ నేత కుమారా రాజా రెడ్డి, చంద్రగిరి మండలం పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఉన్నారు.

ఉమ్మడి అభ్యర్థి గెలుపే మా ధేయం

విశాలాంధ్ర - గుడిపాల : ఈ రోజు చిత్తూరు అసెంబ్లీ గుడిపాల మండలంలోని బొమ్మ సముద్రం క్రాస్ రోడ్లో ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడు ఎన్నికల ప్రచార పర్యటనా సందర్భంగా బి.జే.వై.యమ్. స్పోర్ట్స్ కన్వీనర్ సాయి ప్రతాప్ అధ్యక్ష తన సన్మాన కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో బండి సోమనాథ్, శ్రీధర్, ధనంజయ,దేవరాజ్,మధు,చంద్రశేఖర్,గోపీ, శివ, సెల్వరాజ్, బాబు, సాము,కార్యకర్తలు,అభిమానులు,తదితరులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

మచ్చలేని నిస్వార్ధ విద్యావేత్త బాబు జగ్జీవన్ రామ్

- తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్

విశాలాంధ్ర - తడ : విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్ధ నాయకుడిగా సేవలు అందించిన మహనీయుడు స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జివన్ రామ్ అని తడ మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు శుక్రవారం తడ తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుండి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని కొనియాడారు . విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా భారతావని వ్యవసాయ శాఖ మంత్రిగా భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు రక్షణ శాఖ మంత్రిగా భారత ప్రజల గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సేవకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర- ఏర్పేడు: మే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏర్పేడు మండలం ఆమందూరు పంచా యతీలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. బొజ్జల రిషి తారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలి కారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సమస్యలు పోవాలన్నా... అభివృద్ధి కావాలన్నా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపిం చాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పేరం ధనుంజయులునాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, రెడ్డివారి గురవారెడ్డి, మురగన్, పేరం నాగరాజునాయుడు, రాచేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలకు ముహూర్తం ఖరారు కావడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. శ్రీకాళహస్తి మండలం వెలంపాడు, బత్తలపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నేతలు, యువత శుక్రవారం టీడీపీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ పుల్లూరు మనోహర్ రెడ్డి, చిన్నయ్య, ధర్మయ్య,శేఖర్,యం.వెంకటయ్య,మల్లవరంగురవయ్య,వెంకటసుబ్బయ్య,మునిరాజా,మునెమ్మతో పాటు మరో 50 మంది ఉన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

విశాలాంధ్ర - తిరుపతి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా తిరుపతిలోని బైరాగిపట్టెడలోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం..బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని శ్రీనివాసులు గారు కోరారు. సామాన్య కుటుంభం నుంచి వచ్చిన జగ్జీవన్ రామ్ అకుంఠిత దీక్షతో దేశంలో అత్యున్నత పదవులు ఎన్నింటినో సమర్థవంతంగా నిర్వహిం చారని ఆరణి శ్రీనివాసులు గుర్తుచేసున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండల కేంద్రం బాలాయపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన ప్రముఖ సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డా "బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళాలు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జీ రాయి సత్యం నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ళూరు ప్రసాద్ నాయుడు, పెమ్మసాని మోహన్,తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు హిమజ స్కూల్లో ఘనంగా ప్రారంభమైన రోబోటిక్ టింకరింగ్ లాబ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ పరిధిలో గల ప్రముఖ విద్యా సంస్థ హిమజ పాఠశాల నందు ఈరోజు టింకరింగ్ రోబోటిక్ ల్యాబ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి రీజినల్ సైన్స్ కోఆర్డినేటర్ కోలా శ్రీనివాస నెహ్రూ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఇందులో హిమజ పాఠశాల చైర్మన్ సురేంద్ర రాజు అతనికి సాలువాతో జ్ఞాపికను అందజేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ సైన్స్ ఎగ్జిబిషన్ నందు పిల్లలు వివిధ రకాలుగా తయారు చేసిన రోబోటిక్ యంత్రాలు అలాగే గాలిలో ఎగిరే విమానాలు మరియు బ్యాటరీ సెల్లుతో నడిచే చిన్నచిన్న రోబోటిక్ యంత్రాలు 3% ప్రింటర్ సాయంతో డిజైన్ చేసుకునే కళాకృతులు మరియు గాలిలో ఎగిరే డ్రోన్ లు అక్కడికి విచ్చేసిన అతను విద్యార్థులు వారు తయారుచేసిన వాటి యొక్క వివరాలను చక్కగా వివరిస్తూ ఉంటే అతను ఆసక్తిగా తిలకించారు తర్వాత నెహ్రూ గారు మాట్లాడుతూ హిమజా పాఠశాల నందు ఏర్పాటుచేసిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనడం నాకు చాలా సంతోషకరంగా ఉందని అలాగే పిల్లల భవిష్యత్తు పట్ల సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో హిమజ పాఠశాల అన్నిట్లో ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు అలాగే పాఠశాల చైర్మన్ సురేంద్ర రాజు మాట్లాడుతూ జిల్లాలోని మన పాఠశాలలో మాత్రం ప్రత్యేకంగా రోబోటిక్ ల్యాబ్ ని ఏర్పాటు చేశామని నా పాఠశాలలో చదువుకునే అందరూ సైన్స్ పరిజ్ఞానాన్నిపెంపొందించుకోవడానికి అలాగే మేధస్సుకి శు క్రవారం ఏర్పాటుచేసిన ఈ రోబోటిక్ టింకరింగ్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు ఈరోజు ప్రారంభించిన ఎగ్జిబిషన్ ని పలువురు పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వచ్చి ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం మరియు తల్లిదండ్రులు.తదితరులు పాల్గొన్నారు

ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా 14 లోగా ఓటరుగా నమోదు కొరకు ధరఖాస్తు చేయాలి

: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : ఈ ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా ఈ నెల 14 లోగా ఓటరుగా నమోదు కొరకు ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటుతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా కలిపి జరుగుతున్నాయని, ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుందని, ఏప్రిల్ 1 నాటికి 18 సం. లు నిండిన ప్రతి యువత తమను ఓటరుగా నమోదు కొరకు ఈ నెల ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అత్యంత విలువైన, అమూల్యమైన ఓటుహక్కును పొందడానికి ఈ అవకాశాన్ని మన ఎన్నికల కమిషన్ కల్పిస్తోందని అన్నారు.దేశంలో 18 సంవత్సరాలు దాటిన భారత పౌరులందరికీ మన భారత రాజ్యాంగం ఓటుహక్కు కల్పిస్తోందని తెలిపారు. కొత్తగా ఓటుహక్కు పొంద దానికి, అర్హత ఉన్నవారంతా ఈ నెల ఏప్రిల్14వ తేదీలోగా ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలనీ, వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, 18 ఏళ్లు నిండినవారు ఓటర్ హెల్ప్‌లైన్‌యాప్ http://voters .eci.gov.in ద్వారా, బి ఎల్వో ద్వారా ఫారమ్ 6లో దరఖాస్తు చేసుకోవచ్చని, కొత్తగా ఓటుహక్కు పొందినవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చనిపోయినవారు, ఆబ్‌సెంటీస్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డి జాబితాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు అందజేస్తారని అన్నారు. ఓటు హక్కు పొందిన యువతకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటువేసే అవకాశం లభిస్తుందనీ తెలిపారు.అర్హత ఉన్నవారంతా ఓటు హక్కు పొందడమే కాకుండా, ఎన్నికల్లో ఖచ్చితంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ జగజీవన్ రావ్ స్వాతంత్ర ఉద్యమ సమరయోధ పోరాటంలో అనేక పోరాటాలు చేసినారు దళితుల హక్కుల కోసం దళిత మహిళల కోసం పోరాటాలు చేసి ప్రాణాలు త్యాగం చేశారు అని కొని యాదారు ఇప్పుడున్నటువంటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులకు ఉన్నటువంటి హక్కులను కాలరాస్తు న్నారు. ఆరోపించారు. ఆయన భారతతొలి ఉపప్రధానిగా సమ సమాజ స్థాపన కై కృషి చేశారని కొనియాడారు. దళిత నాయకులంతా ఆయన స్ఫూర్తిగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని కొని యాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పురుషో త్తం, సిఐటియునాయకులు ప్రవీణ్ కుమార్, రమేష్, రామ లింగం, ధనంజయులు, ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టయోటా కిర్లోస్కర్ క్రూయిజర్ ట్రైజర్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : టయోటా కిర్లోస్కర్ మోటార్ సరికొత్త టయోటా అర్బన్ క్రూయిజర్ ట్రైజర్ ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎండి, సీఈఓ మసకాజు యోషిమురా మాట్లాడుతూ సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ ట్రైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉందన్నారు. అర్బన్ క్రూయిజర్ ట్రైజర్ 1.0ఎల్ టర్బో, 1.2ఎల్ పెట్రోల్, ఈ- సిఎన్జిలతో అందుబాటులో ఉందన్నారు. టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. జాతీయ ప్రాధాన్యతలకు సహకారం అందించడం, అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేయడం, కార్బన్ లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టామన్నారు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో కూడిన భద్రతా ఫీచర్లు, హిల్ హోల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ఇతర అధునాతన ఫీచర్‌లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ సౌకర్యం కలదు అన్నారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తదాషి అసజుమా, బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : జగజ్జీవన్ రావు జయంతి ని పురస్కరించుకొని బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేష్ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రావు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ రాజేష్, ఎంఈఓ బి.సుబ్రహ్మణ్యం సిఆర్పిలు రామ చంద్రప్ప షాబుద్దీన్ ,, పంచాయితీ కార్యదర్శులు సదా శివయ్య , గోపాల్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం..... ఖాతాదారులకు శాపం

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోవనూరు బ్రాంచ్ బ్యాం కు అధికారుల నిర్లక్ష్యం..... ఖాతా దారులకు శాపంగా మారుతోంది. బ్యాంకులోని కిందిస్థాయి అధికారుల తప్పిదాలను మేనేజరు కప్పిపుచ్చుకోవడంతో లబ్దిదారులు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన కే .మంజుల ఏప్రిల్ 4వ తేదీన తమ కుటుంబ అవసరాల నిమిత్తం తన వద్దనున్న 216 గ్రాముల బంగారు నగలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోవనూరు బ్రాంచ్ నందు తాకట్టు పెట్టింది. అందు కోసం బ్యాంక్ అధికారులు రూ 8.50 లక్షలు నగదును బ్యాంకులోని 2వ కౌంటర్ నుంచి మంజులకు అందించారు. బ్యాంకు అధికారులు అందించిన నగదులో రూ. 500 ల షీల్డ్ కట్టలు 16... రూ. 100 ల షీల్డ్ కట్టలు 5 ఇచ్చారు. ఈ మొత్తాన్ని కూడా సదరు క్యాషియర్ మిషన్ ద్వారా లెక్క చేయకుండానే లబ్దిదారులకు ఇచ్చేశారు. ఆ నగదును ఇంటికి తీసుకెళ్లి లెక్కచేయగా .....రూ 500 ల నోట్ల కట్టల్లోని 5 కట్టల్లో రూ 1500 లు చొప్పున తక్కువగా వచ్చింది. ఈ విషయాన్ని బ్యాంక్ అధికారులకు తెలియజేయుటకు మరుసటి రోజే 5వ తేది (శు క్రవారం) నగదు తక్కువ వచ్చిన రెండు కట్టలు బ్యాంకుకు తీసుకువెళ్లి బ్యాంక్ అధికారుల సమక్షంలో లెక్కచేయగా రూ 1500 చొప్పున తక్కువ వచ్చినట్లు బ్యాంకు అధికారులు కూడా గుర్తించారు . ఇలా మొత్తం 5 కట్టల్లో రూ 7,500 లు లబ్దిదారులు నష్టపోయారు . అయినప్పటికీ బ్యాంక్ అధికారులకు ఏమాత్రం కనికరం లేకుండా పోగా .... తమ సిబ్బంది తప్పిదాన్ని కప్పిపుచ్చుకుంటూ లబ్దిదారులదే తప్పు అని బుకాయిస్తున్నారు. పైగా పోలీసులకు వెళ్లి ఫిర్యాదు చేసుకోండి అంటూ బ్యాంకు అధికారులు లబ్దిదారులతో చెప్పడం కొసమెరుపు . దీంతో ఏమి చేయాలో తోచక లబ్దిదారులు బోరున విలపిస్తున్నారు . ఇప్పటికైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జూ పార్క్ వద్ద ఉన్న భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించబడుతున్న "స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషన్"లో తిరుపతి కి చెందిన 'కౌటిల్య ఇన్ స్టిట్యూషన్' కంపెనీ చే ఉద్యోగులకు రెండు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఉద్యోగులకు 'ప్రభుత్వ సంస్థలలో ప్రవర్తన, నాయకత్వం, భావ వ్యక్తీకరణ, బృంద కృషి, సమయ పాలన, నైతిక విలువలు, క్రమ శిక్షణ, జవాబుదారీతనం, నవ కల్పన, డిజిటల్ నైపుణ్యాలు, ఆతిధ్యం, వృత్తి నైపుణ్యం, సానుకూల దృక్పథం'. అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కౌటిల్య సంస్థ లోని శ్రీధర్, ఎన్.ఎస్.రెడ్డి, జెనిస్ తదితరులు శిక్షకులుగా వ్యవహరించారు. దీనిలో 20 మందికి పైగా ఉద్యోగులు (బోధన , పరిపాలన సిబ్బంది) పాల్గొన్నారు. కౌటిల్య ఇన్ స్టిట్యూషన్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లడుతూ... 'ఉద్యోగుల శిక్షణలో ప్రముఖ పాత్ర పోషిం చేది- 'సంస్థలలో ప్రవర్తన, నాయకత్వం'. వీటిపై మంచి అవగాహన ద్వారా, ఉద్యోగుల పనిలో సామర్థ్యం ఉద్యోగి - సంస్థ మధ్య నమ్మకం పెరిగి... తద్వారా సంస్థ ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ఉద్యోగులు తమ భాధ్యతలపై గౌరవం పెరిగి మరింత జవాబుదారీతనంతో పని చేయడానికి, తాము పని చేసే ప్రదేశాలలో సానుకూల వాతావరణం, ప్రేరణ పెంపొందుచు కోవడానికి ఇలాంటి శిక్షణలు చక్కగా ఉపయోగపడతాయన్నారు. ఎల్టన్ మేయో లాంటి సాంఘిక మనస్తత్వేత్తల పరిశోధనలు ఉద్యోగుల ఎదుగుదలకు, అనేక సమస్యల పరిష్కారాలకు ఎలా ఉపయోగపడ్డాయో ఉదాహరణలతో వివరించారు. అనంతరం ఎన్.ఎస్.రెడ్డి, మాట్లడుతూ... బృంద కృషి అనేది సంస్థ ఎదుగుదలకు చాలా కీలకమైందన్నారు. దీని ద్వారా పని చేసే ప్రదేశాలలో సృజనాత్మకత, భాగస్వామ్యం, నాయకత్వం అలవడుతుందన్నారు. ఏ సంస్థ ఎదుగుదలకైనా ఈ టీం వర్క్ అనేది తప్పని సరి లక్షణం అని ఆయన చెప్పారు. ఉద్యోగులు కలిసి మెలిసి పని చేస్తేనే ఈ పోటీ ప్రపంచం లో రాణించగలు గుతామన్నారు. ఇక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ మాట్లడుతూ... రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ కాలేజీ మరింత అభివృద్ధి చెయ్యడానికి, ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. దీని ద్వారా ఉద్యోగుల నైపుణ్యం పెరిగి, సంస్థ లక్ష్యాలను చేరుకొనడం సులభం అవుతుందన్నారు. ఆతిధ్య రంగం లో నవకల్పనలు, సాంకేతికత అలవర్చుకోవడం, నూతన విజ్ఞానం పెంపెందించుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. వ్యక్తి వ్యవహార శైలి, సత్ప్రవర్తన, నైతిక విలువలు, సమయ పాలన తమ చేసే వృత్తిలో చాలా కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో క్రింది స్థాయి నుంచి పై స్థాయి ఉద్యోగుల వరకు భాగస్వామ్యం చేశామన్నారు. అందరూ చాలా ఆహ్లాదకర వాతావ రణంలో ఈ రెండు రోజులు ఉత్సాహంతో నేర్చుకొన్నారన్నారు. తర్వాత, ఉద్యోగులు మాట్లడు తూ... తమలో దాగివున్న సామ్యర్థాలు తెలుసుకొని వాటిని మరింత అభివృద్ధి చెయ్యడానికి, కొత్త విషయాలు తెలుసుకొని కెరీర్ లో పోటీతత్వం, మరింత ఆత్మవిశ్వాసంతోఎదగడానికి ఈ శిక్షణ చాలా ఉపయోగపడిందన్నారు.

నాయుడుపేట మేమంతా సిద్ధం సభ అఖండ విజయం

- కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణం నందు గురువారం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న మేమంతా సిద్ధం సభకు లక్ష మందికి పైగా కార్యకర్తలు హాజరై, సిద్ధం సభను అఖండ విజయం చేశారని కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంజీవయ్య మాట్లాడుతూ, తమ ప్రియతమ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న మేమంతా సిద్ధం ప్రచార సభ న భూతో న భవిష్యత్ అనే రీతిలో నిర్వహించామని ఆయన అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి లక్ష మంది కార్యకర్తలు హాజరైనట్లు ఆయన తెలిపారు.రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిమంది పార్టీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిని ప్రత్యక్షంగా చూసేందుకు నాయుడుపేటకు చేరుకోవడం జగనన్న పై ప్రజలకు ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు.ఈకార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం సాధించేలా రాత్రింబవళ్లు ప్రశ్నించిన తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలను ఆయన తెలియజేశారు.నాయుడుపేట చరిత్రలో గురువారం తమ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్ధం సభ ఓ మైలురాయిలా నిలిచిపోతుందని ఆయన అన్నారు. అనంతరం కిలివేటి సంజీవయ్యను పార్టీ నేతలు శాలవాలతోను,పూలగుత్యాలతోనూ అభినందనలతో ముంచెత్తారు. మరో మారు సంజీవయ్యను రికార్డ్ స్థాయిలో అఖండ మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపిస్తామని అన్నారు. సంజీవయ్యను జగనన్న మంత్రివర్గంలో చూడడమే తమ లక్ష్యమని నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, ప్రముఖ న్యాయవాది చదలవాడ కుమార్,కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రరెడ్డి,పాలేటి నాగార్జున ధారా రవి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేక పూజలు, అన్నదానం

విశాలాంధ్ర-చిత్తూరు : రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి.ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజ రెడ్డి మాట్లాడుతూ రాహుకాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు.అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకో వడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని,వారికి సులభంగా అమ్మవారి దర్శనం,మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం 200 మంది భక్తులకు అన్నప్రసాదం చేసే కార్యక్రమానికి నాంది పలికామన్నారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని,భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు.అన్నప్ర సాద వితరణ కార్యక్రమంలో దాతలు భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించామని, ఇందుకు విరాళాలు అందజేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

చింత,తైలం తోపుకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

విశాలాంధ్ర-చిత్తూరు : చౌడేపల్లి మండలం లోని చిన్న ఎల్లకుంట్ల వద్ద టి. నాగరాజు గౌడ్ టి. రాజేంద్ర గౌడ్ ఇతరులు కు చెందిన తైలం చెట్లు మరియు చింత చెట్లు కంచ అగ్ని ప్రమాదానికి గురైనాయి.ఈ అగ్ని ప్రమాదం నందు నష్టము సుమారు 50 వేల రూపాయల వరకు ఉండొచ్చు ఈ అగ్ని ప్రమాదమునకు కారణం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించి ఆర్పకుండా పారవేసిన ముక్కల వలన జరిగినట్లు అనుమానం వ్యక్తమౌ తుంది.సమాచారం తెలిసిన వెంటనే పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. మంటలను అదుపు చేయడం వలన భారీ ప్రమాదం తప్పిందని అగ్ని మాపక శాఖ సిబ్బంది తెలిపారు.

మీఇంటి ఆడపడుచును ఆదరించండి

- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మీఇంటి ఆడపడుచుగా ఆదరించి ఫ్యాను గుర్తు కు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు.శుక్రవారం మండలంలోని మాంబేడు పంచాయితీ లోని దిగువ గెరిగదొన నుంచి ఎన్నికల ప్రచారం కొనసాగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు.నవరత్నాలు నుంచి ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రకంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. జిడినెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తన తండ్రి కొట్లాదిరూపాయిల తో అభివృద్ధి చేసారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తు కు ఓటేసి ఆదరించాలని కోరారు. ఇందులోభాగంగా మర్రిమాకుల కండ్రిగ లో ఇటీవల రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన నేపథ్యం లో వారి కుటుంబ సభ్యుల కు 5వేల ఆర్థిక సాయం అందించారు.కేసు నమోదు విషయమై న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ సభ్యులు సుకుమార్,ఎంపిపి నాగరాణి,మండల అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి,స్థానిక సర్పంచ్ కవిత,మాజీ మండల అధ్యక్షుడు పేట ధనంజయ రెడ్డి,ఉమాచంద్రా రెడ్డి,పెద్దిరెడ్డి,జయప్రకాష్ రెడ్డి,అరుణమ్మ,గోవింద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.టీటీడీ ఆగమ సలహాదారు మరియు కంకణబట్టార్ శ్రీ సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 7.45 నుండి 8.25 గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు. అంతకు ముందు ఉదయం 6.30 నుండి 7.45 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామివారు, ధ్వజప టము, చక్రతాళ్వారులకు తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ఉదయం 8.25 నుండి 9 గంటల వరకు ఆస్థానం నిర్వహించారు.తరువాత ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.కాగా, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరుగనుంది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-చిత్తూరు : చౌడేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మేకల వారి పల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం, ఎనిమిదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వమే మనిషికి అలంకారమని మంచి వ్యక్తిత్వం సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ చదివే ఉన్నతమైన, విలువైన సంపదని తెలియజేశారు. చదువు మానవ జీవితాలను మెరుగుపరుస్తుందని మంచి జీవితాన్ని అందిస్తుందని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి వారి కృషి పాఠశాల అభివృద్ధికి చేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాసామర్ధ్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెటర్నరీ డాక్టర్ శ్రీ పవన్ కుమార్ అ విద్య మానవ అభివృద్ధికి మూల కేంద్రమని తెలియజేశారు. విద్యాభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం సరస్వతి పూజతో ప్రారంభమై ఎంతో వైభవంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పద్యాలు పాడడం విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన జరిగాయి ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమేష్ రెడ్డి , గ్రామ పెద్దలు చిన్న రెడ్డప్ప రెడ్డి , చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సి.రామాపురంలో పులివర్తి వినీల్ ప్రచారం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని చుట్టుగుంట రామాపురంలో చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముందుగా ఆయనకు కొల్లంగుంట మునిరామిరెడ్డి, కొట్టే నరసింహా రెడ్డి కొట్టె గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగతం పలికారు . గడపగడపలో మహిళలు మంగళహారతులు పెట్టి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వినీల్ ఇంటింటా ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తన తండ్రి పులివర్తి నానిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనను ప్రతి ఒక్కరు చరమగీతం పాడాలన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరాచకాలను తిప్పి కొట్టి తగిలి బుద్ధి చెప్పాలని కోరారు . రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా చంద్రగిరి నియోజకవర్గం పురోభివృద్ధి చెందాలన్న తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారం రావాలని అన్నారు. కూటమితో ఆంధ్ర ప్రదేశ్ విజయ దుందుభి మోగిస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి , ఉమాపతి నాయుడు, నీలకంఠ చౌదరి,ముచ్చేలి ఢిల్లీ నాథ్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, దుర్గ సముద్రం హరిప్రసాద్, చెరుకూరి రవి, రంజిత్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరిలో రోజాను ఎమ్మెల్యేగా
మళ్ళీ గెలిపించుకుందాం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం వడమాల లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి నగరి నియోజకవర్గంలో అభివృద్ధికే ఆదర్శంగా నిలిచిన రోజమ్మను మళ్ళీ హ్యాట్రిక్ తో గెలిపించుకుందామని మంత్రి ఆర్.కె.రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి వడమాలపేట మండలం వడమాల లో వైసీపీ నాయకులు కార్యకర్తలతో శు క్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నగరిలో రోజమ్మను ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలని కోరారు.రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది మహిళలు మంగళహారతులు పట్టారు. యువత జగనన్న కు రోజమ్మ కు జేజేలు పలికి బ్రహ్మరధం పట్టారు ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు క్రియాశీల సభ్యులు,జేసి.ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఆలయ కమిటీ చైర్మన్లు మెంబర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పెరిగిన రాబడి

విశాలాంధ్ర-చిల్లకూరు: ముత్యాలమ్మ జాతరలో ఈ సంవత్సరం మొత్తం 59 లక్షల 11వేల 082 రూపాయలు లభించింది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ శుక్రవారం తెలిపారు. గతంలో కంటే 5 లక్షల 11వేల.082 రూపాయలు అధికం.

దున్నపోతుల వేలం

విశాలాంధ్ర-చిల్లకూరు : ముత్యాలమ్మ జాతరలో భక్తులు అమ్మవారికి సమర్పించిన దున్నపోతులకు వేలం పాటలను ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ శుక్రవారం నిర్వహించారు. 19 లక్షలా 35 వేల రూపాయలకు పాటదారులు పాడుకున్నారు. గతంకంటే షుమారు 6 లక్షలకు పైగా రాబడి వచ్చింది.

బీసీల అభ్యున్నతికి తెదేపా నిరంతర కృషి:ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - చిత్తూరు : తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని వారి అభివృద్ధికి తెలుగు దేశం పార్టీ నిరంతర కృషి చేస్తామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు కుప్పం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పిఎస్ మునిరత్నం లు పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో జయహో బీసీ నినాదంతో ఏర్పాటు చేసిన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెసు పార్టీ గానీ ప్రస్తుతం ఉన్న వైయస్సార్ సీపీ ప్రభుత్వం గానీ బీసీలను ఓటు వేసేందుకు వినియోగించుకున్నారే తప్ప వారి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అయితే తెలుగు దేశం పార్టీ లో బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించి సామాజికంగా వెనుకబడిన వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే వైసీపీ నాయకులు తెలుగు దేశం పార్టీ ని ఆదరిస్తున్నారని జీర్ణించుకోలేక సొంత సామాజిక నేతలు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేదిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు కు ఓటువేసి లక్ష ఓట్ల మెజారిటీకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, డాక్టర్ సురేష్, బాబు, మనస్వామి, అంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, మనోహర్ , మహమ్మద్ రఫీ, నియాజ్, సుబ్రి, బాలు, అదిల్ బాషా, సురేష్ మెకానిక్ చానూ, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో" పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శు క్రవారం బాలాజీ నగర్ లోని ఆ సంస్థ కార్యాలయంలో నిరుపేద ముస్లిం కుటుంబా లకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ తోఫా లో 25 రకాల ఫల సరుకులను 60 కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. లలిత బ్రాండ్ వెంకటేశ్వర్లు, నారాయణల పూర్తి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, ఇబ్రహీం, రషీద్, రసూల్, కార్యవర్గ సభ్యులు కరిముల్లా, మామిడూరు రాధయ్య, రాము, పీఆర్ గ్రానైట్ ప్రభాకర్, కోట వెంకటేశ్వర్లు, పిల్లెళ్ల శ్రీనివాసులు, పోతి రెడ్డి పెంచలయ్య, సంచి మునిప్రసాద్, నారాయణ, నాగరాజు, కృష్ణా రెడ్డి, తూపిలి యశ్వంత్, సతీష్ పాల్గొన్నారు.

టీడీపీ లోకి చేరికలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని బాలాయపల్లి పంచాయతీ నుండి శు క్రవారం వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ సమక్షంలో బాలాయపల్లికి చెందిన బొల్లినేని యుగంధర్ నాయుడు,చుట్టి గ్రామానికి చెందిన గుండుబోయిన రమణయ్య లు తెలుగు దేశం పార్టీ లో చేరారు. వారికి ఆమె కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, రావి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొర్రపాటి రామచంద్ర నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీ హరి, వెంకటకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పెద్ద మసీదులో టీడీపీ ముస్లిం మైనారిటీలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మైనారిటీలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రహీం, రియాజ్ అహ్మద్, నాజర్, జహంగీర్, సద్దాం, ముర్తుజ, నటశేఖర్, అల్లీ హుస్సేన్, మొబీన్, మత గురువులు, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న లక్ష్మీ సాయి ప్రియ

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరిలోని పెద్ద మసీదులో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పురుగుల లక్ష్మీ సాయి ప్రియా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ విందులో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ,, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి గంగోత్రి నాగేశ్వరరావు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఉపాధ్యాయుడు మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల పట్టణంలోని శివ జ్యోతి నగర్ కు చెందిన ఉపాధ్యాయుడు రవీంద్రారెడ్డి (55) తోటపల్లి సమీపంలో పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పాకాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .ఈ ఘటనపై ఎస్సై మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన ముత్యాలమ్మ జాతర

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవంతో శుక్రవారం విజయవంతంగా ముగిసింది. పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి
-అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

విశాలాంధ్ర-చిత్తూరు : చౌడేపల్లి మండలంలో బీసీవై పార్టీ ప్రచారం ప్రారంభం. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌడేపల్లి మండలం 29 ఏ చింతమాకులపల్లి దిగువపల్లి వెంగళపల్లి పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేవై పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం యువత కోసం నిరుద్యోగుల కోసం మహిళల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం మా రామచంద్ర యాదవ్ ని జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే అందరు అభివృద్ధి కోసం కృషి చేస్తారు అన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఒక పాడి ఆవును పంపిణీ చేస్తామని మన రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టిన పార్టీ బీసీవై పార్టీ అని కొనియాడారు. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం ఎన్నో పరిశ్రమలను తీసుకొని వచ్చి రాష్ట్రంలోనే పుంగనూరు నియోజకవర్గాన్ని నిదర్శనంగా ఉండేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పార్టీ నాయకులు హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శివకుమార్, వెంకటేష్ ,కిరణ్, కుమ్మర గిరిబాబు,గంగరాజు, పాల రమేష్ , సత్య,చిన్ని తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ ఆశయాలను కొనసాగించాలి: డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర -చిత్తూరు: డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా చిత్తూరు గంగినేని చెరువు వద్దనున్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ .నాగరాజు ,దళిత హక్కుల పోరాట సమితి చిత్తూరు జిల్లా నాయకులు దాసరి చంద్ర , వి .సి.గోపీనాథ్, ఎం. విజయ్ కుమార్ ,పి ,రఘు కే .రమాదేవిలు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి దళిత వ్యక్తి ఉప ప్రధాని గా, రైల్వే శాఖ, రక్షణ శాఖ మంత్రి గా పని చేస్తూ సమ సమాజ స్థాపన కోసం బడుగు బలహీన వర్గాల కోసం కృషిచేసిన మహా పురుషుడు బాబు జగ్జీవన్ రావు అని కొనియాడారు. అతని యొక్క ఆశయాలను కొనసాగిం చాలని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

రాష్ట్రాన్ని దోచుకుని తింటున్న

తండ్రి,కొడుకును ఇంటికి పంపాలి

- రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లు నారాయణ స్కూల్ సమీపాన టిడిపి జనసేన బిజెపి నాయకుల కార్యకర్తలతో కలిసి నియోజవర్గ టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి గురువారం రోజున సాయంత్రం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు టిడిపి జనసేన బిజెపి రాజంపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న వనరులను దోచుకోవడం దాచుకోవడంతో పాటు నియోజకవర్గంలో రౌడీలను గుండాలను తయారుచేసి సామాన్య ప్రజలపై దౌర్జన్యం చేయడం జరిగిందన్నారు పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం జరిగిందన్నారు సాక్షాత్తు టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి పై అక్రమ కేసు పెట్టి ఆయనను జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు అంతేగాక ఇసుక మైనింగ్ భూకబ్జాలు చెరువులు కుంటలు అన్ని ఆక్రమించుకోవడం జరిగిందన్నారు వారిదంద పుంగనూరులోనే గాక రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మైనింగ్ లిక్కర్ ద్వారా లక్షల కోట్లు తండ్రి కొడుకు ఇద్దరే దోచుకోవడం జరిగిందన్నారు రాష్ట్రం బాగుపడాలంటే రాష్ట్రం అభివృద్ధి చెంది ముందుకు వెళ్లాలంటే తండ్రి కొడుకులైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని ఈఎన్నికల్లో ప్రజలు గోరంగా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు మరల వారికి పొరపాటున అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో మీ ఆస్తులు ఇండ్లు కూడా లాక్కొని మిమ్మల్ని నియోజవర్గం నుండి బయటకు తరిమి కొట్టడం జరుగుతుందన్నారు అటువంటివారిని జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి ఓడించడం కోసం సైనికుల పనిచేయాలని కోరుతున్నాను అన్నారు మైనార్టీలను యా మార్చే విధంగా మసీదుల వద్ద మైనార్టీలను మభ్యపెట్టి కులమతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా తండ్రి కొడుకులు ఇద్దరూ పాంప్లెట్లు తయారుచేసి బిజెపి టిడిపి జనసేన పైన ఈ మూడు పార్టీలు మైనార్టీలకు వ్యతిరేకమని తప్పుడు మాటలు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు మైనార్టీలుకు ఎలాంటి ఆందోళన చందనవసరం లేదన్నారు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకువచ్చిన చట్టాలు వలన ఏ ఒక్క మైనార్టీకి ఇబ్బంది కలిగే ప్రసక్తే లేదన్నారు ఇస్లామిక్ దేశాలు సైతం భారత ప్రధాని నరేంద్ర మోడీని గౌరవంగా సత్కరించుకోవడం జరిగిందన్నారు దుబాయ్ లాంటి దేశం మనదేశంలో ముస్లిం మైనార్టీల ప్రార్థన మందిరం కట్టుకోవాలంటే 27 ఎకరాలు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ వారికి ఇవ్వడం జరిగిందన్నారు పార్లమెంటులో మైనార్టీలపై రాజ్యాంగబద్ధంగా వ్యతిరేకంగా మాట్లాడిన ఐదు మంది బిజెపి ఎంపీలకు టికెట్ కూడా ఇవ్వలేదన్నారు ఆ విధంగా మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి మన ప్రధాని అన్నారు పార్లమెంట్లో చేసిన చట్టాలు బయట దేశాల నుండి వచ్చే వారిని పౌరుషత్వం తీసుకోవాలన్నారు కానీ మన దేశంలో ఉన్న ఏ ఒక్క మైనార్టీ సభ్యుని పౌరసత్వం తీసుకోవాలనే మాట ఎక్కడ ఆ చట్టాల్లో లేదన్నారు ఇస్లామిక్ రాష్ట్రాల్లో స్థానికంగా ఉన్నవారికి ఉద్యోగాలు రాక బయట దేశాల నుండి వచ్చిన వారికి ఉద్యోగాలు వస్తుంటే ఇస్లామిక్ రాష్ట్రాల్లో ఉన్న మైనార్టీలు ప్రత్యేక చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరడంతో కేంద్ర ప్రభుత్వం ఇస్లామిక్ రాష్ట్రాల్లో ప్రత్యేక చట్టాలు చేసిందన్నారు ఏది ఏమైనా మన రాష్ట్రం బాగుపడాలంటే రాష్ట్రంలో రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని భారతదేశానికి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే బిజెపి పార్టీని ప్రజలంతా కోరుకోవాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా రాబోయే 2024 ఎన్నికల్లో పుంగునూరు టిడిపి పుంగునూరు ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డిని రాజంపేట ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రాక్షస దుర్మగా పాలనను తరిమి కొట్టాలని ఉమ్మడినాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పీలేరు ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటితరం బాబు జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: నేటి తరం బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం డిఆర్ ఓ.బి.పుల్లయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్య లక్ష్మి, లతో కలసి భారత దేశ మాజీ ఉప ప్రధాని సమతా వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.ఈరోజు మనం బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం లో పొందుపరిచిన అంశాల తో మంచి ఆలోచనలతో ఎవరి సహకారం లేకుండా వెనుక బడిన కులం నుండి వచ్చిన వ్యక్తి 38 సంవత్సరాల వయ్యసులో నే కేంద్ర ప్రభుత్వం లో సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గా ను మరియు ఉప ప్రధాని మంత్రిగా పని చేయడం గొప్ప విషయమని,కేంద్రం మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయుడుని స్ఫూర్తిగా తీసుకొని మనం అందరం అభివృద్ధి చెందలన్నారు.బాబు జగ్జీవన్ రామ్ గారిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగాచదివించుకోవలన్నారు. 2024 మే మాసం లో ఎన్నికల జరుగుతున్న దృష్ట్యా కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనే యువత కులాలు, మతాలు,పార్టీలు చూడకుండా, ప్రబోవాలికి లొంగకుండా బాగా ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు.చిత్తూరు మున్సిపల్ పరిధిలో ఓటింగ్ శాతం తక్కువుగా నమోదు అవుతుందని, ఈ సారి ఓటింగ్ శాతం కనీసం 90 శాతం అయ్యేలా అందరు ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు.అంతకు ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ర్యాలీ యం ఎస్ ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, డి ఎస్పీ రాజ గోపాల్ రెడ్డి,సి ఐ, ఎస్ ఐ లు, సాంఘిక సంక్షేమ మున్సిపల్ శాఖల సిబ్బంది మురిగేష్,నాగేశ్వరరావు డి. వి. యం. సి. సభ్యులు, బాబు,డేవిడ్,చెంగయ్య, దేవరాజులు, రాజ్ కుమార్,మునస్వామి, వరదరాజులు,దనంజయరావు, దామోదరం,రవి, మురగయ్య, దళిత,గిరిజన సంఘాల నాయకులు బాలికలు,డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ ఎనలేనికృషి

- ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ వివిఎన్ బాబు

విశాలాంధ్ర - తిరుపతి : సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ అవిరళ కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్(ఫైనాన్స్) వి.ఎన్. బాబు పేర్కొన్నారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వివిఎన్ బాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘకాలంపాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించడం గొప్ప విషయమన్నారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగా కొనసాగిన సమయంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలూ కృషి చేశారన్నారు. అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని, బాబూ జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేటి యువత సమాజాభి వృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, కె. గురవయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, మురళి, రామచంద్ర రావు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని ఓడించి తీరుతాం

ప్రజలకు సంక్షేమం అభివృద్ధి వైసిపి తోనే సాధ్యం - వైసిపి గెలుపుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు:-మండల పరిధిలోని 12 పంచాయతీల్లో ఉన్న గ్రామాల్లో రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి శుక్రవారం రోజున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమౌతూ వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం వలన ప్రజలు కలిగిన సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు ఇంటింటా వివరించడం జరిగింది ప్రజలు సైతం మంత్రి పర్యటనకు జేజేలు పలుకుతూ ఆయన వెంట నడుస్తామని పేర్కొనడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయన్నారు విద్యా వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు అండగా నిలిచారన్నారు పేద కుటుంబాలు వైద్యం కోసం ఖర్చు చేసే పరిస్థితి లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యత తీసుకు న్నారన్నారు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా గెలిపించుకొని మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు ఒకే కుటుంబం ఇక్కడ 30 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపించా మన్నారు త్వరలోనే ఇంటింటికి కొలాయి ద్వారా నీరు అందించడం జరుగుతుందని తెలియజేశారు వైసిపి తోని ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందుతాయని వాడు వాడాల ప్రచారం చేయాలన్నారు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అవతాతులకు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటింటా పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని ఈ విషయాలన్నిటిని ప్రజలకు తీసుకొని వెళ్లాలని కోరుతున్నాను అన్నారు గతంలో ఇద్దరు కేంద్ర మంత్రులను ఓడించడం జరిగిందని ఇప్పుడు ఉమ్మడి రాష్ట్ర చివరి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఓడిచ్చి తీరుతామని పేర్కొనడం జరిగింది ఆయన ముఖ్యమంత్రిగా ఉండి జగన్మోహన్ రెడ్డిని అనేక విధాలుగా వేధించడం జరిగినది ప్రత్యేక హోదా రాకపోవడానికి రాష్ట్ర విభజన జరగడానికి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కారణమన్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి నిస్సిగ్గుగా బిజెపిలో చెరి పోటీ చేస్తున్నారన్నారు వైసీపీ విజయానికి మనమంతా కృషి చేయాలని మే 13న జరిగే ఎంపీగా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని శాసనసభ్యులుగా నన్ను గెలిపించాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి నాయకులు నూకల జయరాం రెడ్డి వైస్ ఎంపీపీ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.